# అంగరంగ వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

పోటెత్తిన భక్తజన సందోహం

చాగలగట్టపల్లె కు చేరుకున్న అమ్మవారు

గట్టి చర్యలు చేపట్టిన ఆలయ అధికారులు



2 లో

17

సూర్య

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

13 బుధవారం, మార్చి 2024 పేజీలు: 08

## యువకుడు దుర్మరణం

చెన్నూరు మేజర్‌న్యూస్: యువకుడు మృతి చెందిన సంఘటన మండలం లోని శివాలపల్లె హరిజనవాడలో చోటుచేసుకుంది. సీఐ పార్థసారథి తెలిపిన వివరాల మేరకు మండలం లోని శివాలపల్లె హరిజనవాడకు చెందిన వల్లూరు కిరణ్ కుమార్ (21) తన సొంత పనులను నిమిత్తం సోమ వారం రాత్రి చెన్నూరుకు వెళ్లి పనులు ముగించు కొని తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో శివాలపల్లె సమీపంలోకి రాగానే ఒకసారిగా గేదెలు అడ్డం రావడం తో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై కిందపడ్డాడు.దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న కిరణ్ కుమార్ తీవ్ర గాయాల పాల య్యాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కడప రిమ్స్ కు తరలించగా వైద్యులు పరీక్షించి తిరుపతికి తీసుకెళ్లమని చెప్పగా మార్గ మధ్యలో మృతి చెందాడు.తిరిగి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తీసుకువచ్చారు.కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



## కలసికట్టుగా పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్ న్యూస్: ఎన్నికలకు కేటాయించిన సిబ్బంది కలసి కట్టుగా పనిచేసి ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయ చోటి లోని సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు స్వీప్ కార్య క్రమాలు, ఎం సి సి, ఎం సి ఎం సి, ఈవీఎం ల నిర్వహణ, ఎన్నికల సంఘం రూపొం దించిన మొబైల్ యాప్స్, తదితర అంశాలపై ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, డీటీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితర ఎన్నికల సిబ్బందికి సంబం ధిత నోడల్ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులకు కేటాయించిన డిప్యూటీ తాసిల్దారులు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎన్నికలలో కీలకపాత్ర పోషించ బోతున్నారన్నారు. వీరందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించినప్పుడే ఎన్నికల ప్రక్రియ విజయవంతం అవుతుందన్నారు. ఎన్నికల విధులలో ఏ చిన్న తప్పును ఉపేక్షించనని, తప్పు చేసిన సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల విధులలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి రాజశేఖర్ రెడ్డి, ఎం సి సి నోడల్ అధికారి గురు ప్రకాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జయరాముడు, ఈవీఎం నోడల్ అధికారి మద్దిలేటి, ఎన్నికల సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. నామినేషన్ల ప్రక్రియపై రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, భారత ఎన్నికల సంఘం రూపొందించిన మొబైల్ అప్లికేషన్లపై సమాచార సాంకేతికత నోడల్ అధికారి హరికృష్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డిఓలు గురు స్వామి, హరిప్రసాద్, మోహన్ రావు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ధనలక్ష్మి, తాసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు దారుణ హత్య



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : టిడిపి సీనియర్ నాయకుడు డి. రాజారెడ్డి(54) మంగళవారం తెల్లవారు జామున దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మదనపల్లి డీఎస్పి ప్రసాద్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. ములకలచెరువు మండలంలోని సెంట్రల్ స్కూల్ పంచాయతీ పెద్దమరవపల్లికి చెందిన రాజారెడ్డి గతంలో బురకాయలకోట టీడీపీ గ్రామ కమిటీ అధ్య క్షుడుగా పని చేశారు. ప్రస్తుతం అయన వ్యవసాయం మరియు కోళ్లపాం నిర్వహించు కుంటూ జీవనం సాగిస్తు న్నాడు. ఇందులో భాగంగా సోమవారం అర్ధరాత్రి స్నేహ సంస్థకు కోళ్లను లోడ్ చేసి కోళ్లపాంలో పడుకూన్నాడు. అక్కడే ఉన్న కుమార్తె అల్లుడు ఇద్దరు కలిసి ఇంటికి వెళ్లి తిరిగి ఉదయం 2.30 సమయంలో కోళ్ల ఫారం దగ్గరికి వచ్చేసరికి రాజరెడ్డి రక్తపు మడుగులో ఉందరని గుర్తించి వెంటనే సమీపంలో ఉన్న వారికి మరియు ములకలచెరువు పోలీసులకు సమా చారం ఇచ్చారు.వెంటనే సంఘటన స్థలం చేరుకున్న ములకల చెరువు సీఐ తమ్మిశెట్టి మధు, ట్రైన్ డిఎస్పి ప్రశాంత్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీ లించారు. విషయం తెలుసుకున్న మదనపల్లి డిఎస్పి ప్రసాదరెడ్డి ఘటన స్థలానికి క్లూస్ టీమ్ తో చేరుకుని హత్యకు గల వివరాలు సేకరించారు. మదనపల్లి డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ మృతుడు అల్లుడు బాలాజీ ఫిర్యాదు మేరకు ములకలచెరువు సీఐ తమ్మిశెట్టి మధు కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పట్టామని కేసులో నిందితులైన వారిని త్వరలో అరెస్టు చేస్తామని డిఎస్పి తెలిపారు.



## రాజారెడ్డి హత్య టీడీపీకి తీరని లోటు...

### టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసరిపల్లి జయచంద్రారెడ్డి మాట్లాడుతూరాజారెడ్డి హత్య టీడీపీకి తీరని లోటు తెలుగుదేశం పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోవడం విచారకరం అని , రాజారెడ్డి హత్య వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యాం అని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి హత్యలు జరుగుతున్నాయని ,తెలుగు దేశం పార్టీ తరపున ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నధి ఒకటే రాజా రెడ్డి హత్య వెనుకవున్న కుట్రదారులు పాత్రధారులు ఎవరు అనేది సమగ్ర విచారణ జరిపించి ప్రజలకు వివరించాలి అని అన్నారు. తెలుగు దేశం పార్టీ మరియు మేము కార్యకర్తలకు ఎల్లవేళలా అండగావుంటాం అని తెలిపారు సత్వరమే ఈ హత్య విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చాలి అందుకు అనుగుణంగా పార్టీ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాం అన్నారు. రాజారెడ్డి హత్య తెలుగు దేశం పార్టీ కి తీరనిలోటు అని రాజారెడ్డి కుటుంభానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ రాజారెడ్డి లాంటి సినియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరం అని ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ వారు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాజీ జెడ్పీటీసి కువైట్ శంకర్, నాయకులు ప్రసాద్ రెడ్డి, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం:నరేన్ రామాంజుల రెడ్డి

## చేయూత లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేసిన నరేన్ రెడ్డి

చెన్నూరు మేజర్‌న్యూస్: మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని అందుకు సంబంధించి ప్రతి పథకం కూడా మహిళలకు చేయూతనిచ్చే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని సికె దీన్నే జడ్పిటీసి నరేన్ రామాంజుల రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక చెన్నూరు పంచాయతీలోని నెహ్రూ పార్క్ లో అధికారులు ఏర్పాటు చేసిన వైయస్సార్ చేయూత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీలకు సంబంధించిన 1761 మందికి వైయస్సార్ చేయూత పథకం ద్వారా 3 కోట్ల 30 లక్షల 18 వేల 700 రూపాయలు వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. దీంతో మహిళలందరూ కూడా తమకు తోచిన వ్యాపారం చేసుకుని వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం జరుగుతుందన్నారు. ఈ పథకాలన్నీ కూడా పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా,మధ్యవర్తిత్వం అసలే లేకుండా అర్హులైన ప్రతి మహిళకు వారి కుటుంబానికి ఆసరాగా వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున లక్ష కోట్లకు పైగా ప్రజలకు సంక్షేమ పథకాలను రూపంలో అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికె దక్కిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఎక్కడ కూడా సంక్షేమ పథకాలు ఆగకుండా ఏవైతే ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగిందో వాటన్నిటినీ కూడా ఈ మూడు సంవత్సరాలలో వ్యవధిలోనే నిర్వహించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిదని తెలిపారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును జగన్మోహన్ రెడ్డికి వేయాలన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఎక్కడా



లేనివిధంగా సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ట్రెండ్ సెట్టర్ గా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన పథకాలను కాపీ కొట్టి ట్రెండు ఫాలోవర్గా నిలిచిన చంద్రబాబు నాయుడు రెండు సెట్టర్ జగన్మోహన్ రెడ్డి కావాలో మీరే తేల్చుకోవాలన్నారు.ఆరోగ్యశ్రీలో 25 లక్షలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి యస్ ఆర్,ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్( చిన్న) సీనియర్ నాయకులు పెదబల్లె గణేష్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు అల్లీ శ్రీరామ్ మూర్తి,తుంగ చంద్రాయాదవ్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస రాజు,మధుసూదన్ రెడ్డి, భాగ్యమ్మ, ప్రదీప్ రెడ్డి, సర్పంచులు సిద్దిగారి వెంకటసుబ్బయ్య, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ, ఏపిఎం గంగాధర్, అధికారులు, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు, పాల్గొన్నారు.

# పౌరసత్వ సవరణ చట్టం అమలు నిర్ణయం దురదృష్టకరం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: వివాదాస్పద, వివక్షపూరిత పౌరసత్వ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్ట కరమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఈ చట్టం భారత రాజ్యాంగానికి, లౌకిక వాదానికి, ముస్లిం సమాజానికి వ్యతిరేక మన్నారు. 2019 డిసెంబర్లో మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందన్నారు. జేడియూ లాంటి బిజెపి మిత్రపక్ష పార్టీలు కూడా వ్యతిరేకించారన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోని ప్రాంతీయ పార్టీలు వైకాపా, టీడీపీలు బిల్లుకు మద్దతు తెలిపారన్నారు. లౌకిక వాదులు వచ్చే ఎన్నికల్లో బిజెపి, వైకాపా, టీడీపీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

మొదటిపేజీ తరువాయి

లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి కి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు మొక్కుబడులు జంతుబలి సమర్పించారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా జాతరలో జన సందోహం పెరిగింది. జాతర అంత భక్తులతో కిక్కిరిసింది. అర్థరాత్రి సమయంలో జనం పెరగడంతో పోలీసులు తగు చర్య తీసుకున్నారు. అర్ధరాత్రి నుంచి మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు జాతరలో భక్తులు రద్దీగా కొనసాగారు. జాతర ప్రారంభం సమయంలో అమ్మవారి ఆలయం చుట్టూ చాందిని బండ్లు కుంకుమ బండ్లు రద్దీగా ఉండడంతో ప్రదర్శనలు మంగళవారం ఉదయం వరకు కొనసాగాయి. అమ్మవారికి బోనాలు చెల్లించుకున్నారు. సోమవారం రాత్రి జబర్దస్త్ కామెడీ షో సునామీ సుధాకర్, కెవ్వు కార్తీక్, పవిత్ర మోహన్, వినోద్ కామెడీలు చేసి జనాన్ని ఆనందపరిచారు. రాయచోటికి చెందిన డాన్సర్లు సినిమా పాటలు డాన్స్ వేశారు. అధిక సంఖ్యలో లారీలు ట్రాక్టర్లతో చెరుకు వ్యాపారాలు చేరుకున్నారు. ఏది ఏమైనా ఏడాది జాతర రెండు నుంచి మూడు లక్షల మంది భక్తులు పాల్గొని అమ్మవారికి ముడుపులు మొక్కుబడులు చెల్లించారు.తిరిగి సాయంత్రం ఐదు



గంటలకు అమ్మవారు చాగలగొట్టపల్లి చేరుకోవడంతో తిరుణాల యాత్ర ముగిసింది. అమ్మవారి దర్శించుకున్న వీఐపీలు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సతీమణి లలితమ్మ, రాజకీయ నాయకులు, అధికారులు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రవీందర్ రాజు, మురికినాటి రెడ్డయ్య వీరిని సన్మానించి ప్రసాదం సమర్పించారు.

# అక్కచెల్లెమ్మల భవిత వైఎస్ఆర్ చేయూత

- వైఎస్ఆర్ చేయూత రూ. 5 కోట్లు మెగా చెక్కు పంపిణీ

- మండల వ్యాప్తంగా 2666 అక్కచెల్లెమ్మలకు లబ్ది



వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత ద్వారా బంగారు భవిష్యత్తు ఏర్పడిందని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు తెలిపారు. మంగళవారం స్థానిక ఉర్దూ షాదిఖానలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 2666 మంది లబ్ధిదారులకు రూ. 5 కోట్లు మేర మెగా చెక్కును పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి చెప్పిన నవరత్నాల సంక్షేమ పథకాల్లోని వైఎస్ఆర్ చేయూత ద్వారా అనేక మంది అక్కచెల్లెమ్మలు లబ్ధి పొందారన్నారు. కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. అలాగే మహిళల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, ఆసరా, పాల వెల్లువ, విద్యార్థుల సంక్షేమం కోసం వివిధ విద్యా సంక్షేమ పథకాలు అందిస్తూ.. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి, మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవస్యకత ఉంద న్నారు. అంతేకాకుండా వేంపల్లె మండలాభివృద్ధిలో ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. వైఎస్ఆర్ చేయూత ద్వారా వచ్చిన సొమ్మును మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివిజ, ఎంపిటిసిలు, వెలుగు ఎపిఎం బాలస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు బద్వేల్ లో 'ఐశ్వర్య బియ్యం బ్రాండ్' స్టోర్ ప్రారంభం

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని అట్లూరు గ్రామానికి చెందిన జొన్నాదుల శ్రీనివాసులు నేడు బద్వేల్ లో 'ఐశ్వర్య బియ్యం బ్రాండ్' స్టోర్ ఏజెన్సి ని ప్రారంభం చేస్తున్నారని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కె సంతోష్ కుమార్ విచ్చేసి ప్రారంభిస్తారని ఎంఎస్ శ్రీనివాస్ ఏజెన్సీస్ అధినేత జొన్నాదుల శ్రీనివాసులు తెలిపారు మా వద్ద లభించే ఉత్పత్తులు దంపుడు బియ్యం, హెచ్ఎంటి బియ్యం, బిపిటి బియ్యం, ఆర్ఎన్ఆర్ బియ్యం, స్వర్ణ బియ్యం స్వచ్ఛమైన పాత బియ్యం ఫైబర్ రిచ్ మధుమేహం, కొలెస్ట్రాల్ నియంత్రణలో సహకరిస్తుందని మంచి రుచిని, ఆరోగ్యాన్ని కలుగజేస్తుందని ప్రజలందరూ కూడా మంచి ఆరోగ్యం కోసం ఐశ్వర్య బ్రాండ్ బియ్యాన్ని వాడాలని కోరారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని ఎంఎస్ శ్రీనివాస్ ఏజెన్సీస్ అధినేత జొన్నాదుల శ్రీనివాసులు తెలిపారు

# తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ : పట్టణం 21వ వార్డులో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ ఆధ్వర్యంల టిడిపి ఇంచార్జ్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి సమక్షంలో స్థానికంగా నివసించే 100 కుటుంబాలు. తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. గత ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబడిపోయింది, ఈసారి ఎలాగైనా చంద్రబాబు నాయుడు గారిని గెలిపించుకొని ప్రొద్దుటూరు నియోజక వర్గాన్ని మరియు రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరిచే ప్రభుత్వంలో భాగ స్వామ్యం కావాలన్న ఉద్దేశంతో పార్టీలోకి వివిధ వర్గాల ప్రజలు చేరడం శుభ పరిణామం అలాగే పార్టీకి ఎంతో బలాన్ని చేకూరుస్తుంది. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఒక ప్రణాళిక లేకుండా, అబద్ధపు హామీలతో, కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తూ, తాను ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ కుండా ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లిన చరిత్ర ఆయనది. తాను ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే 24 ఎన్నికల్లో పోటీ చేయను అన్న వ్యక్తి ఈసారి ఎన్నికల్లో ఎలా నిలబడుతున్నారు? మరలా అతను గెలిస్తే ప్రొద్దుటూరులో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు ఇబ్బందులు పడడమే కాకుండా ప్రొద్దుటూరు అసాంఘిక కార్యకలాపాలకు ఒక అడ్డగా మారుతుంది అన్నది జగమెరిగిన సత్యం. ఈసారి అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, ఈ గెలుపులో మీరందరూ భాగస్వామ్యం కావాలని పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జేబీవుల్లా, మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి ,ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్



రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ దానిరెడ్డి విశ్వనాథరెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ పాణ్యం సావిత్రమ్మ,ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, 40 వార్డ్ లక్ష్మీదేవి,28వ వార్డు లక్ష్మీదేవి, శూలం లక్ష్మీదేవి ,41 వార్డ్ శూలం శివప్రసాద్,37 పొట్టిపాటి గంగాధర్, నంగునూరు పల్లె గుర్రప్ప, వాసుదేవపురం జయరాం రెడ్డి,రామకృష్ణ,36 వార్డ్ కృష్ణారెడ్డి, ,34 వార్డ్ రాఘవ, పెన్నా నగర్ మజీద్, బాల గంగాధర్,33 వార్డ్ ఉస్మాన్,పూల వెంకటేష్,39 వార్డ్ చారి,6 వార్డ్ కమల్ భాష, చౌటపల్లి శివ నరసింహులు, నాగయ్య పల్లె పెంచల్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

## - మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ

## - ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వేంపల్లె మేజర్‌న్యూస్:అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పంచిపెట్టి ఒకరినొకరు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు, పేద ప్రజల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్సీపిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించినట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి నవరత్నాల ద్వారా సంక్షేమ పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఏపి సివిల్ డైరెక్టర్ షబ్బీర్, యూత్ కన్వీనర్ రవిశంకర్ గౌడ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, వృషభాచలేశ్వర స్వామి ఛైర్మన్ వెంకటేష్, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో చలివేంద్రము ఏర్పాటు




రామాపురం మెజర్‌న్యూస్: రామాపురం మండల కేంద్రంలోని అల్లా బకాష్ సన్స్ రైస్ మిల్ ఎదురుగా బస్ స్టాప్ సమీపంలో అర్షద్ వెల్డింగ్ వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును సరస్వతి వల్లి సర్పంచ్ మునీర్ భాష మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా ప్రారంభోత్సవం చేశారు చలివేంద్ర ఏర్పాటుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వేసవి కాలంలో బస్ స్టాప్ సమీపంలో మండల ఆఫీసులో పని మీద వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చుడానికి చలివేంద్రము ఏర్పాటు చేయడం సంతోష్ దాయకమని అన్నారు్ను. రంజాన్ నెల ప్రారంభ రోజున ప్రజలకు వేసవిలో దాహార్తి తీర్చుడానికి తమ చేత చలివేంద్రము ప్రారంభోత్సవం చేపించడం చాలా సంతోషదాయకమని రైస్ మిల్ ఓనర్స్ మైనార్టీ నాయకులు అన్నారు.

# నిమ్మనపల్లెలో కేంద్ర బలగాల కవాతు



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:నిమ్మనపల్లె మండలంలో కేంద్ర బలగాలు సోమవారం కవాతు నిర్వహించాయి. పోలీస్ స్టేషన్ నుంచి పలు వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపడానికి డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో కవాతు ప్రదర్శించినట్లు ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

# అటహాసంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## మరోమారు జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలి

## వైసీపీ నాయకులు యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి

సుండుపల్లి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలంలో కేంద్రంలో రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం రోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ని స్థాపించి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంలో రాబోవు ఎన్నికల్లో భారీ మెజారిటీతో వైఎస్సార్సీపీ ని గెలిపించి మరొక్కమారు జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిందిగా పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రామ గంగ రాజు, యర్రపురెడ్డి రవి ప్రకాష్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, జి.రెడ్డి వారిపల్లి బాబు రెడ్డి, మహేష్ రెడ్డి, రాయవరం రషీద్ , భగీరథ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రియాజ్, చెంగల్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 20 గొర్రెల మృతి



రామాపురం మేజర్‌న్యూస్: మండలం లోని సుద్దమల్ల గ్రామం తువ్వ పల్లె లో మంగళవారం తెల్లవారుజామున గొర్రెల మందలో కుక్కలు దాడి చేయడంతో 20 గొర్రెలు మృతి చెందాయి. తువ్వపల్లి కుచెందిన రమణయ్య అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో గొర్రెల మందను ఏర్పాటు చేసుకున్నాడు మంగళవారం తెల్లవారుజామున కుక్కలు మందలో జొరబడి దాదాపు 20 గొర్రెలను చంపేశాయి. వెంకటరమణ గొర్రెల మంద వద్దకు వెళ్లి చూడగా చనిపోయిన గొర్రెలను చూసి లబోదిబో మని వాపోతూ తాను జీవనోపాధిగా గొర్రెల పెంపకాన్ని కుటుంబం పోషణ చేసుకుంటున్నాం ఒక్కసారిగా గొర్రెలను కుక్కలు చంపేయడంతో కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసిందని వెంకటరమణ అన్నారు. గొర్రెల విలువ దాదాపు రెండు లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని అభ్యర్థించారు.

# దేవిరెడ్డి శంకర్ రెడ్డిని కలిసిన వైకాపా శ్రేణులు



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్: వివేకానంద రెడ్డి హత్య కేసులను నిందితుడుగా ఉన్న దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి కి హైకోర్టు బెల్ మంజూరు చేయడంతో మంగళవారం పులివెందుల వైకాపా నాయకులు రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, కనక,లు ఆయనను హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని పలు విషయాలను వారితో ముచ్చటించారు.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్: రూరల్ పరిధిలో రాజీవ్ నగర్, ఇందిరా నగర్ గోపవరం పంచాయతీ లో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి ఈ కార్యక్రమంలో , అమ్మని,సూరి, ఓబులేసు, పెద్ద రాజు, కుళ్లాయప్ప, మోహన్, ఓబు లేసు చిన్న, బాబా ఖాన్, అంద్రు, ద్వారకా నగర్ అంగడి శ్రీనివాసులు, కిట్టు, గంగా సుధాకర్ యాదవ్ , ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ దానిరెడ్డి విశ్వనాథరెడ్డిమాజీ రాజుపాలెం సర్పంచ్ సాన వెంకటసుబ్బారెడ్డి, జయరాం రెడ్డి,పర్లపాడు సౌరెడ్డి,కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య , పగిడాల మహేష్, పర్లపాడు చంద్ర, నాగయ్య పల్లె పెంచల్ రెడ్డి, 41 వార్డ్ శూలం శివప్రసాద్, 37 పొట్టిపాటి గంగాధర్, నంగునూరు పల్లె గుర్రప్ప, వాసుదేవపురం జయ రాం రెడ్డి, రామకృష్ణ, 36 వార్డ్ కృష్ణారెడ్డి, చెన్నంరాజు పల్లె నాశ్యం వెంకట సుబ్బయ్య , 34 వార్డ్ రాఘవ, పెన్నా నగర్ మజీద్, బాల గంగాధర్,33 వార్డ్ ఉస్మాన్, పూల వెంకటేష్, 39 వార్డ్ చారి,6 వార్డ్ కమల్ భాష, చౌటపల్లి శివ నరసింహులు, మధు 8 వార్డ్, టిడిపి నాయకులు, కార్య కర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ 14 వ వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ శ్రేణుల సంబరాలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలం కేంద్రమైన కలసపాడు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14 వ వసంతం లోకి అడుగిడు తున్న శుభ సందర్భంగా మంగళవారం కలసపాడు వైసిపి పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో 'కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధా రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు సుదర్శన్, జెసిఎస్ కన్వీనర్ చిత్తా రాజ శేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, బద్వేలు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సింగరయ్య, మహానంది పల్లె వైసిపి నాయకుడు శ్రీనివాస రెడ్డి, ఎగువ తంబళ్లపల్లి ఎంపీటీసీ కొండా దామోదర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ భాషా, కలసపాడు సర్పంచ్ శివలీల, రాంబాబు షరీఫ్, ఉప సర్పంచ్ వీరా రెడ్డి , బూత్ కన్వీనర్ ఖాతా సుబ్బారెడ్డి, వైయస్సార్సిపి నాయకులు అభి మానులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేసిన యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి



సుండుపల్లి మేజర్‌న్యూస్: రాజంపేట నియోజక వర్గం ముస్లిం సోదరులు అలాగే సుండుపల్లి మండల ముస్లిం సోదరులు నెలరోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఇష్టాలతో ఉపవాసాలు పాటించబోతున్న ముస్లిం సోదరి సోదరీ మణు లకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలను వైయస్సార్ సిపి నియోజవర్గ యువ నాయకులు యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి తెలియజేశారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



చక్రాయపేట, మేజర్‌న్యూస్ : చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో మంగళవారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి అనంతపురం పట్టణం మారుతీ నగర్ వాస్తవ్యులు శ్రీ కడపల్లి శేష వీరి ధర్మపత్ని శ్రీమతి శ్రుతి కుటుంబ సభ్యులు రూ.1,01,116 వేలు విరాళాన్ని ఆలయ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర రెడ్డికి అందజేశారులి వీరికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఏఏ అమలును నిలిపివేయాలి

### కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్



పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిఏఏ చట్టాన్ని వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ నీతితో దేశ ప్రజలను పక్కదోవ పట్టిస్తూ, దేశవ్యాప్తంగా అమలు వద్దని నిరసనల ద్వారా దాదాపు 100 మంది జైలు పాలైన ఈ నల్ల చట్టాన్ని అమలులోకి తీసుకురావద్దని ప్రతిపక్షాలు చెప్పిన, అవేమీ పట్టించుకోకుండా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం తన నిరంకుశ వైఖరితో మళ్లీ సిఏఏ ను తెరపైకి తీసుకువచ్చి మత వైశ్యామ్యాలను రెచ్చగొడుతుందని ఆయన దుయ్యబట్టారు. ఒక వర్గానికే మేలు చేసే విధంగా ఉన్న ఈ చట్టాన్ని సమాజంలో ఉన్నటువంటి, సామాజిక బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు వ్యతిరేకిస్తాడని, అయినా ఇవేమీ పట్టించుకోకుండా బిజెపి ప్రభుత్వం ఈ పౌరసత్వ అమలు చట్టం అమలులోకి వస్తుందని ప్రకటించడం చాలా దుర్మార్గమని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వైఖరి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, దాని అహంకార పూరితమైన ధోరణికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ వర్గానికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక కడప నగరం

### రూ. 6 కోట్లతో హిందూ ముస్లిం క్రైస్తవ మోడల్ స్మశాన వాటిక ప్రారంభం

### ప్రారంభిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి





కడప, మేజర్‌న్యూస్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి జరుగుతోందని అందుకు నిదర్శనమే ఈ హిందూ ముస్లిం క్రైస్తవ స్మశాన వాటికని, మత సామరస్యానికి ప్రతీక మన కడప నగరం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.రామచంద్రారెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చిన్నచౌకు పరిసర ప్రాంతంలో హిందూ ముస్లిం క్రైస్తవ స్మశాన వాటికలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం రామచం ద్రారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సం దర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ ఈరోజు ఎంతో మంచి రోజు అని ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్రమైన రంజాన్ ఉపవాస మాసం ప్రారంభ మొదటి రోజని, క్రైస్తవులకు కూడా త్వరలోనే ఉన్నదని వారు కూడా 40 రోజుల పాటు ఉపవాసాలు ఉండడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మంచి రోజుల్లో ఇంత మంచి కార్యక్రమం గత ప్రభుత్వంలో మనం ఎన్నడూ చూడని విధంగా కడప నగరంలో మతసామరస్యానికి ప్రతీకగా, ఎక్కడ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా సోదర భావంతో వెళ్తున్నామని అన్నారు. హిందూ ముస్లిం క్రైస్తవ సోదరీమణులందరూ సుఖదుఃఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతోందని అన్నారు. కడప పెద్ద దర్గా, దేవుని కడప, మరియాపురం చర్చిలు కడప నగరానికి మాన్యుమెంట్స్ లాంటివని అన్నారు. ఇలాంటి మతసామరస్యం ఎక్కడా లేదని అన్నారు. అలాంటి మతసామరస్యానికి ప్రత్యేకత ఈ హిందూ ముస్లిం క్రైస్తవ మోడల్ స్మశాన వాటికాని అన్నారు. ఈ భూలోకంలో అందరూ సమానమేనని, పై లోకానికి వెళ్లిన అక్కడ కూడా సమానమేనని కడప యొక్క గొప్పదనం అని, దీనిని నిదర్శంగా ఎక్కడైనా మనమందరం చెప్పుకోవచ్చునన్నారు. ఈ మూడు స్మశానవాటికలు ఒకే చోట ఉండడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. కడప మండలం చిన్నచౌకు గ్రామ పొలంలోని సర్వే నెంబరు 998లో 10.30 ఎకరాలలో రూ.6 కోట్లతో మోడల్స్ స్మశాన వాటికను నిర్మించడం జరిగిందని చెప్పారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఈ స్థలం చాలా గుంతలు గుంతలుగా ఉండేదని దానిని అంచలంచలుగా చదును చేయడం జరిగిందన్నారు. గతంలో దీని అభివృద్ధికి ఎవరు నోచుకోలేదని ప్రస్తుతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక మోడల్స్ స్మశాన వాటికగా తీర్చిదిద్దాలని ఆలోచనతో అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. సుమారు ఒక కోటి రూపాయలు చదును చేసేందుకు చేసిన వాహనాలకే ఖర్చు అయిందని అన్నారు. రూ.6 కోట్లతో మూడు స్మశానవాటికలను ఒకే చోట నిర్మించి తీర్చిదిద్దామన్నారు. హిందువుల కోసం హిందూ స్మశాన వాటికలో నగరంలో ఎక్కడలేని విధంగా క్రిమిటోరియంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో షెడ్లు, గదులు లేవని ఆలోచించి మరల అధికారులకు ఆదేశాలిచ్చి వాటిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తం అంతా మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ స్మశాన వాటికలను ఎన్నికలకు ముందే ఎవరెవరికి ఇవ్వాలను వారికి ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ స్మశాన వాటిక లకు రావడానికి ఎంతో కష్టంగా ఉండేదని రోడ్లంతా గుంతల మయంగా ఉండేదని చెప్పారు. ఈ మోడల్స్ స్మశాన వాటిక ఏర్పాట్లులో ఎంపీ అవినాష్ రెడ్డి సహాయ సహకారాలు ఉన్నాయని అన్నారు. నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ ఇంత అభివృద్ధి ఏ ప్రభుత్వంలో చూడలేదని ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. కడప నగరం మతసామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లిం క్రైస్తవ మోడల్ స్మశానమాటిక అని అన్నారు. గతంలో ఈ పరిసర ప్రాంతాలకు సంబంధించి స్మశాన వాటికలు లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం అన్ని వసతులు కలిగి ఉన్న ఈ స్మశాన వాటికలను వినియోగించుకోవాలని చెప్పారు. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఈ ప్రభుత్వాన్ని దీవించి ఆశీర్వదించాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మతసామరస్యానికి ప్రతీకగా ఈ స్మశాన వాటికను ప్రజల సౌకర్యం నిర్మించడం జరిగిందని చెప్పారు.

## 10వేల రూపాయలు ఆర్థిక సహాయం

### కడప జిల్లా టిడిపి అధికారప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం, అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాయి పల్లె గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీకి చెందిన ఖతాల్ గారి రిహన కూతురుకు ఇంటి దగ్గర ఇంటి గోడ పడి హర్షిత అనే 12 ఏళ్ల అమ్మాయికి కాలు విరిగినది. మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ నందు కాలు ఆపరేషన్ చేయించుకుని వచ్చినారు వాళ్ల కుటుంబ పరిస్థితి బాగాలేనందువలన మెరుగైన వైద్యం కొరకు కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. ఈ ఆర్థిక సహాయంను అయ్యవారిపల్లె టిడిపి సర్పంచ్ కె రహమతుల్లా వైస్ సర్పంచ్ నాగన్న వాళ్ళ తల్లికి అందజేసినారు. ఈ ఆర్థిక సహాయం అందజేయడం వల్ల వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## వరదరాజులరెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక 33వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం సోమవారం మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో వరదరాజులరెడ్డి ఎమ్మెల్యేగా వున్న సమయంలో ఆయన ఆధ్వర్యంలోని ఎయిడెడ్ కళాశాలలో ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ ఆయన ఇంట్లో పనిచేసే వారని వివరించారు. తనపై ఆయన చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. తాను కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులకు సహాయం చేశానని, ఆయన ఎవరికైనా సహాయం చేశారా అని ప్రశ్నించారు. వరదరాజులరెడ్డి ఎవరినీ విమర్శించారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీని ఎంతగానో ఆదరించిన ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పేరుతో లబ్ది చేకూర్చామని వివరించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు, వారిని రాజ్యాధికారం లో భాగస్వాములను చేశామని, సామాజిక సాధికారత సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాటక కళా పరిషత్ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్వేలి ఐసిడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేల్ మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈరోజు పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా నగిరిపాడు ఉప్పరపల్లి అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈసీసీఈ డే సదస్సులో చిట్వేల్ ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ వసుంధరమ్మ మాట్లాడుతూ తల్లి పిల్లల సంక్షేమమే ధ్యేయంగా ఐ సి డి ఎస్ పనిచేస్తుందన్నారు. ప్రత్యేకించి మహిళ గర్భిణిగా మూడో నెలలో నమోదయ్యే రోజు నుండి వెయ్యి రోజుల సంరక్షణ బాధ్యత ఐసిడిఎస్ తీసుకోవడం దాన్ని మేము దగ్గరుండి చేయడం చాలా ఆనందాన్ని ఇస్తుందన్నారు. పిల్లలకి ఐదేళ్లు వచ్చే వరకు అమ్మ ఒడి తర్వాత అంగన్వాడినే సర్వం అన్నారు. ఆడుతూ పాడుతూ పిల్లలకు అక్షరాలు, పదాలు, పాటలు నేర్పుతూ వారి శారీరక, మానసిక ఎదుగుదలపై చెరగని ముద్ర వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిరిపాడు ఉప్పరపల్లి అంగన్వాడి వర్కర్ ప్రభావతి, హెల్పర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు. తదనంతరం మైలపల్లి అరుంధతి వాడ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్ టు సూపర్వైజర్ సురేఖ రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి స్కూల్ లను అభివృద్ధి చేసే క్రమంలో అనేక ప్రీ స్కూల్ మెటీరియల్ను ఇవ్వడమే కాకుండా వైయస్సార్ ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. అనేక దఫాలుగా అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ ఇచ్చి వాళ్లలో ఉన్న చురుకుదనాన్ని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేసామన్నారు. ఏదేమైనా భావి భారత భవిష్యత్తు ముందుగా మన అంగన్వాడీ నుండే ప్రారంభం అవుతుంది కాబట్టి అంగన్వాడి వర్కర్, తల్లిదండ్రులు తగినంత శ్రద్ధ పిల్లలపై చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు లక్ష్మీదేవి, పులి మస్తానమ్మ, హెల్పర్ బుజ్జమ్మ, తల్లిదండ్రులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సుధను మరొకసారి గెలిపించండి



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు పట్టణంలోని 9వ వార్డులో బద్వేలు పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి సుందర రామిరెడ్డి అధ్యక్షతన ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహించారు దీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో బద్వేలు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని త్రాగునీటి కోసం విలువల లాడే వారిని, పేర్కొన్నారు, గతం ప్రభుత్వంలో ఎప్పుడైన వర్షం వస్తే బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో ప్రజలు వరినట్లు వేశారని ఏ వార్డులో కూడా రోడ్లు వేయలేదని పేర్కొన్నారు. ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బద్వేల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం 130 కోట్లు కేటాయించి అందులో 50 కోట్ల పనులు పూర్తి చేసి బద్వేల్ పట్టణంలో అన్ని వార్డులలో దాదాపు 75శాతం రోడ్లు వేశామని పేర్కొన్నారు, బద్వేలు మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు, గడపగడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో ప్రతి ఇంటిని దర్శించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించారని, నియోజకవర్గంలోని ప్రతి ఇంటి సమస్య తెలుసునన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధకు ఓట్లు వేసి గతంలో మెజార్టీ కంటే అత్యధిక మెజార్టీతో తిరిగి గెలిపించుకోవాలని పేర్కొన్నారు, సగర కార్పొరేషన్ చైర్పర్సన్ గాను గపెంట రమణమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ సుధా నిరంతర కృషి వల్ల బద్వేల్ నియోజకవర్గం వేగవంతంగా జరిగిందని అన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మహిళలు అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవడంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు సీనయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి, 9వవార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు,మాచుపల్లి రజనీకాంత్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్స్ ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

### అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లి లయన్స్ క్లబ్ మరియు కలకడ లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు.మంగళవారం కలకడ మండలం నల్లగుట్టపల్లిలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఇందులో ఆవులు,గొర్రెలు,మేకలను పశు వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ పశు వైద్య శిబిరానికి స్థానిక రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సద్వినియోగం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి,కలకడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర నాయుడులు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ పాడి రైతులు మరియు గొర్రెలు పెంపకందారులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రజల ప్రధాన ఆర్థిక వనరులు పాల దిగుబడులేనని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో పశు సంపద ఆరోగ్యానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,జిఎస్టి మెంబర్ లయన్ మహేష్, లయన్ డాక్టర్ హసన్ సాహెబ్,డాక్టర్ కృష్ణయ్య,డాక్టర్ తేజ,లయన్ లాల్జీ, లయన్ వెంకట్రామయ్య, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేకులు షెడ్డును కూల్చివేశారు

### జిల్లా జాయింట్ కలెక్టరుకు బాధితుల ఫిర్యాదు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : 2007 - 08 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఏ.నరేంద్ర భార్య ఏ.అనురాధకు ఇందిరమ్మ ఇంటి పట్టా మంజూరు చేసిందని, అప్పట్లో వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇంటికి పునాదులు వేసి అనంతరం పనులు నిలిపి వేయడం జరిగిందని లబ్ధిదారు అనురాధ తెలిపారు. అయితే ఆ స్థలాన్ని తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా 2015 సంవత్సరంలో తమ సమీప బంధువైన 2 వార్డు గౌతమీ నగర్‌కు చెందిన ఓ.నాగరాజు భార్య ఓ.అనురాధకు విక్రయించడం జరిగిందన్నారు. ఆ స్థలంలో రేకులు షెడ్ నిర్మాణం చేసి ఉంటే ఈ నెల 6వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రేకులు షెడ్డును కూల్చివేశారని ఆరోపించారు.ఈ విషయాన్ని సంబంధిత పోలీస్ స్టేషనులో పిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అయితే తాము ఇచ్చిన పిర్యాదుపైన మభ్యపెట్టడానికి రిటన్ కంప్లైంట్ పెట్టారని విమర్శలు చేశారు. అంతేకాకుండా ఇదే సమస్యపైన తాము ఇదివరకు రాష్ట్ర ఎస్సి కమీషన్ చైర్మన్‌కు, మదనపల్లి సబ్ కలెక్టరుకు, మండల తహసీల్దార్ కు పిర్యాదు చేశామని చెప్పారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్, ఎస్పీకి పిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బికే పల్లికి చెందిన సర్వే నెంబర్లు 528,542లో 14 నెంబర్ ప్లాట్ లో తాము నిర్మాణం చేసుకొన్న రేకులు షెడ్ కూల్చివేతపైన విచారణ చేసి న్యాయం చేయాలని అనురాధ కోరారు.అంతేకాకుండా నకిలీ పత్రాలు కలిగిన వారి నుండి ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## టీడీపీ మైదుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధిగా నరసింహులు నియామకం



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గా నానుబాల నరసింహ ను నియమిస్తూ ప్రకటన విడుదల చేయడమైనది .తెలుగుదేశం పార్టీ లో అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ తనకు మా నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ తగిన గుర్తింపు ఇవ్వడం పట్ల సంతోషంగా ఉందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు తనకు పదవీ రావడానికి సహకారం అందించిన నాయకులకు ఎళ్ళవేళల రుణపడి ఉంటానని అన్నారు.

## నారమాకుల తండాలో నాటు సారా ఊట ధ్వంసం




మదనపల్లి క్రైమ్, మేదర్‌న్యూస్ : మదనపల్లి మండలంలోని నారమాకుల తండాలో నాటు సారా తయారీకి ఉపయోగించే ఓటను పోలీసులు ధ్వంసం చేశారు. మదనపల్లి ఎస్ఈబి సీఐ రమేష్ బాబు, తాలూకా సీఐ ఎన్ శేఖర్ మంగళవారం మీడియాకు తెలిపిన వివరాలు... మండలంలోని నారమాకుల పల్లి తండాలో పెద్ద ఎత్తున నాటుసార తయారుచేసి, మదనపల్లికి తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు తాలూకా సి ఐ ఎన్ శేఖర్, మరియు సిబ్బంది, స్థానిక ఎస్ఈబి సీఐ రమేష్ రెడ్డి మరియు సిబ్బంది మూ కుమ్మడిగా నారమాకుల తండాకు వెళ్లి గ్రామం తో పాటు చుట్టుపక్కల కొండ గుట్టలు వాగుల్లో సోదాలు చేశామన్నారు. సోదాల సమయంలో నాటు సారా తయారీకి ఉపయోగించే బట్టీలను గుర్తించి ధ్వంసం చేసి అక్కడే ఉన్న సారా తయారు చేయడానికి సిద్ధం చేసిన తుమ్మ చెక్క బెల్లం పూటను 1950 లీటర్లు నేల పాలు చేసినట్లు తెలిపారు.

## సచివాలయ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్లు అందరికీ వర్తించవా



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి జగనన్న కాలనీలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన విషయం తెలిసినదే వారికి పూర్తి భద్రత కల్పించాలని సచివాలయాలలోనే ఉండి రిజిస్ట్రేషన్ల కార్యక్రమం కూడా పూర్తి చేసి పత్రాలు అందజేసిన విషయం పాఠకులకు వితమే కానీ కొంతమంది లబ్ధిదా రులకు ఇంతవరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగలేదని సచివాలయాలకు వెళితే మీ పేర్లు ఆన్లైన్లో రాలేదు కాబట్టి రిజిస్ట్రేషన్ చేయలేము అని తెలియజేయడం జరుగుతుందని లబ్ధిదారులు తెలిపారు. తమకు ఇచ్చిన ఇంటి పట్టాల విషయం ఎంతవరకు న్యాయం జరుగుతుందని ఎందుకు మాకు ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్ కావడం లేదని వారిలో ఆందోళన వ్యక్తం అవుతుంది అధికారులు తక్షణమే స్పందించి ఎవరికైతే ఇంటి పట్టాలు ఉండి రిజిస్ట్రేషన్ జరగలేదు వారి విషయంలో ప్రభుత్వానికి వెంటనే నివేదిక పంపించి తక్షణమే అందరికీ రిజిస్ట్రేషన్ చేయించవలసిన బాధ్యత అధికారుల పైన ఉందని ముఖ్యంగా సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి డిజిటల్ అసిస్టెంట్ సంబంధిత విషయాలను లబ్ధిదారులకు తెలియజేసి మీకు ఎలాంటి ఇబ్బంది కలగదు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇచ్చిన అన్ని ఇంటి పట్టాలకు పూర్తి చేస్తామని తెలియజేసి వారికి ధైర్యాన్ని కలిగించవలసిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారుల భయాందోళనను తొలగించవలసిన ఆవశ్యకత ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మెడికల్ కాలేజ్ విషయాల పై బీటెక్ రవిచౌకబారు మాటలు మానుకోవాలి.




పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్: అవినీతిపై విచారణకు మేము సిద్ధం మీరు సిద్ధమేనా అని బీటెక్ రవి చౌకబారు మాటలు మాట్లాడడం మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, జే సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, మలిజ సంఘ అధ్యక్షుడు ప్రసాద్, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, డేనియల్ లు అన్నారు. మంగళవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమా దృష్టిలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పెద్ద నాయకుడు కాదు అన్నారు. మెడికల్ కాలేజీ ఇంకా ప్రారంభించలేదని కేవలం ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే ప్రారంభించడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ ఆగస్టు, సెప్టెంబర్, ప్రారంభమవు తుందన్నారు. మెడికల్ కాలేజ్ విషయం తెలియకుండా అడ్డగోలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనుల పై బీటెక్ రవి కిఅవగాహన లేకుంటే మేము దగ్గరుండి పనుల పురోగతిని చూపిస్తాం అన్నారు. ముందు మీ ప్రభుత్వంలో పులి వెందుల నియోజక వర్గాన్ని ఎంత మటుకు అభివృద్ధి చేశారో చర్చకు మీరు సిద్ధమా అన్నారు. అడ్డగోలు మాటలతో రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు. మీ ఊరిలో నీ మీద భయంతో కాదు బోర్లు వేసింది ప్రజలకు రైతులకు మేలు జరగాలని బోర్లు వేయడం జరిగిందన్నారు. మీ ప్రభుత్వంలో నీరు చెట్టు కింద ఎంత దోచుకున్నది అందరికీ తెలుసు అన్నారు. రాజకీయం దేవి రెడ్డి శంకర్ రెడ్డి వస్తేనే కాదు రంజుగా ఉండేది ఎప్పుడైనా రాజకీయం రంజుగానే ఉంటుం దన్నారు. పులివెందుల్లో జరిగిన అభివృద్ధి పనులు మీకు కనిపించ లేదా అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన మెడికల్ ఆసుపత్రి, సెంటర్ బోలె వార్డ్, ఉల్లి మెల్ల రోడ్డులోని లేక్, ఆదిత్య బిర్లా, ఏసి గోదాములు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి తిరిగి చూస్తే అర్థమవు తుందన్నారు. సెంటర్ బోలో వార్డు రాత్రి 7:00 సమయంలో చూస్తే తెలుస్తుంది అన్నారు. ప్రజలు ప్రజలు పూలంగల వరకు వేయాలని కోరు కుంటున్నా రన్నారు. ఇప్పటికైనా బీటెక్ రవి అడ్డగోలు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సంపత్, రాజా, రాజు, శ్రీరాములు, రవి, బాల అశ్వర్థ రెడ్డి, బాలయ్యా, చలపతి, నగిరిగుట్ట నాగరాజు, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీకి పూర్తిస్థాయిలో అనుమతులు ఉన్నాయా

### ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోండి

### పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి



పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్. పులివెందుల మెడికల్ కాలేజీకి సంబంధించి అన్ని రకాల కేంద్ర ప్రభుత్వ అనుమతులు లభించాయ మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరిగాయో లేదో ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వానికి పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా 175 స్థానాల్లో విజయం సాధిస్తుంది మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్న ఆలోచనతో ఉన్న ఈ ప్రభుత్వం అంతంత సౌకర్యాలతో పూర్తి స్థాయిలో నిర్మాణం కాని పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించడం దేనికి సంకేతమని ఇలాంటి చర్యలు ఎవరిని ప్రలోభ పెట్టడానికి చేపడు తున్నారు తెలియజేయాలని, రానున్నది తెదేపా ప్రభుత్వమే అని గ్రహించిన ప్రభుత్వం మా హయాంలోనే ఇలాంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని శిలా ఫలకాలు వేసి గొప్పలు చెప్పుకోవడానికి తహతలాడుతున్నారని అదే విధంగా గ్రామీణ ఉపాధి పథకం కింద అసలు ప్రారంభమే కాని పనులను ఇటీవల అసంతృప్తితో ఉన్న వైకాపా నాయకులకు ఆగమేఘాల మీద కట్ట పెట్టడం జరిగిందని నిజంగా వారిపై ప్రేమ ఉంటే పాడ పనుల కింద కేటాయించ కుండా ఉద్దేశపూర్వకంగా కేవలం నాయకులను తాత్కాలికంగా ఆకట్టుకు నేందుకు అనేక రకాలైనటువంటి అక్రమాలతో కూడుకున్నటువంటి పనులను కేటాయించడం జరిగిందని వీటిలో జరుగుతున్నటువంటి అక్రమాలను ఇప్పటికే బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిపై కలెక్టర్ ఆరా తీయడం జరుగుతుందని తప్పులు తడక పనులపై కలెక్టర్ నిర్ణయం తీసుకొని బిల్లులయ్యే అవకాశం లేదన్నారు ఏదేమైనప్పటికీ రానున్నది తెదేపా ప్రభుత్వమేనని ఇలాంటి అక్రమాలపై ఖచ్చితమైన విచారణ జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటరామిరెడ్డి, మహబూబ్ బాషా, భాస్కర్ రెడ్డి, కొరియర్ ప్రసాద్ మరియు ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి మేనిఫెస్టోను అమలుచేయాలి




ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీలు విద్యార్థి మేని ఫెస్టోను అమలు చేయాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రోషన్ జమీర్ ఖాన్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో మంగళవారం విద్యార్థి మేనిఫెస్టోకు సంబంధించిన పోస్టర్లను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు విద్యార్థులందరికి అందుబాటులో ఉన్నత విద్య, నాణ్యమైన విద్యాబోధన, యువతకు ఉపాధి, ఉద్యోగ భద్రతలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యవరకు ఉచితంగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిబంధనలు లేకుండా ప్రతి పేద విద్యార్థికి ఉపకార వేతనాలు అందిం చాలని, పాఠశాలల విద్యార్థుల పాఠ్యాంశాల్లో ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఉర్దూ, అరబిక్ విభాగాలను క్రమబద్ధీక రించాలన్నారు. పరిశ్రమలు, ఐటిహబ్, సాఫ్ట్వేర్ శిక్షణా సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఐఓ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అలీమ్, మీడియా కార్యదర్శి హనీఫ్, పట్టణాధ్యక్షుడు ఆదిలాఖాన్ పాల్గొన్నారు

## మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. సెబ్ మదనపల్లె సీఐ రమేష్ రెడ్డి వివరాల మేరకు.. నిమ్మనపల్లె మండలం సామ కోట వారి పల్లికి చెందిన గోల్ల వెంకట రమణ (49) మద్యం 48 బాటిళ్లు అక్రమంగా ఇంట్లో ఉంచి స్థాని కులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందింద న్నారు. సిబ్బందితో వెళ్లి సోదాలు జరిపి మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య కోసం దరఖాస్తులకు ఆహ్వానం

ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ఉచిత విద్య కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలని ఖాజీపేట మండల విద్యాధికారులు నాగ స్వర్ణలత, సత్య నారాయణ కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ "ఉచిత విద్య హక్కు చట్టం 2009 ప్రకారం"2024-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పేద వర్గాలకు చెందిన పిల్లలను 25 శాతం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఉచితంగా విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈనెల 25వ తేదీ లాగా దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలన్నారు. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులకు ఐదు శాతం, షెడ్యూల్ కులాలకు 10 శాతం, షెడ్యూల్ తెగలకు నాలుగు శాతం, బలహీనవర్గాలు, మైనారిటీ వర్గాల వారికి ఆరు శాతం కలిపి మొత్తం 25 శాతం ఉచితంగా విద్యను అందించడానికి అవ కాశం కల్పించిందని అధికారులు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## రాజ్యాంగ విలువలు తెలియని బిజెపి ఉచ్చులో పడొద్దు

### - ఎస్బిఐ కి సిపిఐ హితబు

### -ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి: సిపిఐ డిమాండ్




రాజంపేట మేజర్‌న్యూస్ :ఎన్నికల బాండ్ల విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) ఎన్నికల బాండ్లు చెల్లవని, ఇవి రాజ్యాంగ విరుద్ధమైనవని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గత నెల 15న తేల్చి చెప్పిందని, ఈ బాండ్లకు సంబంధించిన వివరాలను మార్చి 6వ తేదీన ఎన్నికల కమిషన్‌కు అందిం చాలని, ఆ వివరాలను ఎన్నికల కమిషన్ ప్రజలకు అందుబాటులో ఉండేలా తమ వెబ్ సైట్లో ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన తరుణంలో ఆదేశాలు పాటించే ఉద్దేశం ఎస్.బి.ఐ. యాజమాన్యంలో ఏ కోశాన కనిపించక పోవడం చాలా దారుణమని బిజెపి పార్టీని నమ్ముకోవడం ద్వారా ఎస్బిఐ ముంచేయడం ఖాయమని మంగళవారం స్థానిక ఏఐటియుసి కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృ ష్ణదేవరా, సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 2017లో ఎన్నికల బాండ్ల విధానాన్ని ప్రవేశ పెట్టినప్పటి నుంచే వీటి మీద వివిధ వర్గాల నుంచి వ్యతిరేకత వస్తూనే ఉన్నదని మరలా ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల రాగానే ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా సమకూరిన నిధుల్లో బీజేపీ పార్టీ ఖాతాలోకి 6500 కోట్లు పైగా విరాళాలు వచ్చాయని, దేశ సంపదను, ప్రధాన నరేంద్ర మోడీ, తాకట్టు పెట్టినందుకే, అంత మొత్తంలో విరాళాలు బడా కార్పొరేటర్లు వారికి అందిస్తున్నారని వారన్నారు. ఎన్నికల బాండ్ల కోసం 2018లో రూపొందించిన మార్గదర్శకాల ప్రకార0 ఏ కోర్టు అడిగినా సమాచారం ఇవ్వాలన్న నిబంధన ఉన్నప్పటికీ ఇప్పుడు కాల్లీద్వడం అంటే కేంద్ర ప్రభుత్వ కుతంత్రాలకు ఎస్.బి.ఐ. దాసోహమనడమే. 2019లో బిజెపి ప్రభుత్వం సమాచారం అడిగినప్పుడు ఎస్.బి.ఐ. 48 గంటల్లో విచ్చేసిన ప్పటికీ . సుప్రీంకోర్టు అడిగింది అలాంటి సమా చారమే గదా! కానీ వివరాలన్నీ బయట పడితే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల పేర పారిశ్రామిక వేత్తల ముక్కు పిండి ఎలా నిధులు సమ కూర్చు కుందో బట్టబయ లవుతుంది. తమకు భారీగా విరాళా లందించిన పారి శ్రామిక వేత్తలకు, వ్యాపారస్థులకు మేలు చేయడానికి ప్రభుత్వ విధానాలను ఇలాంటి జిమ్మిక్కులు చేశారో బహిర్గతం అవుతుందని. కొన్ని సందర్భాలలో పారిశ్రామిక సంస్థల మీద కేంద్ర ప్రభుత్వ అధీనంలోని దర్యాప్తు సంస్థలచేత దాడి చేయించి వారిని లొంగ తీసుకొని ఎన్నికల నిధులు సమకూర్చుకున్న బిజెపి పార్టీ నరేంద్ర మోడీ దుర్మార్గమైన చర్యలు ఏమిటో ప్రజలకు తెలిసిపోతుంది భయపడుతూ ఎస్బిఐ నీ కేంద్రంలోని బిజెపి పార్టీ వారు చెప్పిందే కోర్టుకు చెబుతున్నారని కాబట్టి ఇప్పటికైనా బిజెపి ఇలాంటి మోసపూరితమైన రాజ్యాంగ విలువలు తెలియని ఆ పార్టీ చేతుల్లో ఇరుక్కొని ఎస్బిఐ ముంచొద్దని వారు కోరారు. ఈ ఎన్నికల బాండ్లను ఈ దేశంలో తిరస్కరించిన పార్టీలైన ఉన్నాయంటే అవి కేవలం కమ్యూనిస్టు పార్టీలేనని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## మదనపల్లిలో కేంద్ర బలగాలతో కార్డెన్ సర్చ్



మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్: మదనపల్లె చంద్ర కాలనీలో మంగళ వారం ఉదయం రెండవ పట్టణ సిఐ యువరాజు, ఎస్ఐ వెంకట సుబ్బయ్య, ఏఎస్ఐలు రమణ, ఇమామ్ ల ఆధ్వర్యంలో పోలీసులు కేంద్ర బలగాలతో కలిసి ప్రజల్లో అభద్రత భావం పోగొట్ట డానికి ఫ్లాగ్ మార్చ్ తో పాటు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో ఎస్ఎస్బీ బలగాలు కార్డన్ సెర్చ్, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి అనుమానిత వ్యక్తుల ఇళ్లను, చుట్టుపక్కల ప్రాంతాల్లో తనిఖీలు చేసినట్లు సీఐ, ఎస్ఐలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ యువరాజు మాట్లాడుతూ... త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించు కోవ డానికి కేంద్ర బలగాలు పహారకాస్తు ఉంటాయని చెప్పారు. ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా నిగా పెట్టి, ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవడానికి సహకరిస్తామని పేర్కొన్నారు. తమకు నచ్చిన అభ్యర్థిని ఓట్లు వేసి గెలిపించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఎన్.డి. విజయ జ్యోతి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధి గిరినగర్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి విజయ జ్యోతి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ అభయం పథకం గురించి మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో ఈ పథకానికి సంబంధించి 120 మంది కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందన్నారు. మొదటగా కోఆర్డినేటర్లు ప్రతి ఇంటిని తిరుగుతూ మహిళ యొక్క ఆధార్ నెంబర్ మరియు ఫోన్ నెంబర్ లు తీసుకొని ఈ పథకం వర్తించేటట్లు నమోదు చేస్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదమహిళ కుటుంబానికి నెలకు 5వేలు రూ చొప్పున సంవత్సరానికి రూ. 60 వేలు వారి యొక్క ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరడం జరిగింది. గతంలో దేశంలో గాని రాష్ట్రంలో గాని పేదలకు అండగా ఉండే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉండేది అన్నారు .కానీ ప్రస్తుతం అనేక ప్రాంతీయ పార్టీలు వస్తున్నాయని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినను ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిలమ్మతో సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి , ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు.

# పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరుచేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ డిమాండ్



బద్వేలు మేజర్‌న్యూస్: పేదల ఇంటి స్థలాల కోసం బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలన్నారు. బద్వేల్ మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చేవరకు భూపోరాటం కొనసాగుతుందని పేదల ఇంటి స్థలాల కోసం బుధవారం బద్వేలు ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు బద్వేలు మండలం సి. కొత్తపల్లి రెవెన్యూ పొలంలో కొనసాగుతున్న భూపోరాటాన్ని వ్యకాస జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ పరిశీలించారు.అనంతరం పేదలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన పేదవాడు జానడు జాగా కోసం పోరాటం చేయవలసి వస్తుందంటే ఇది పాలకుల పరిపాలనకు నిదర్శనమని వారు విమర్శించారు. బద్వేలు మండలంలో వందలాదిమంది ఇంటి స్థలం లేని పేదలు బాడుగ ఇండ్లలో జీవిస్తున్నారని పట్టణానికి సమీపంలో పెద్దఎత్తున ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టణానికి దూరంగ జగనన్న కాలనీల పేరుతో పేదలను అక్కడికి తరమటం దుర్మార్గమని పేదలకు దక్కాల్సిన భూములను భూకబ్జా దారులకు కట్టబెట్టడం కోసమే భూకబ్జా దారులు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు మండలం లోని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసే వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న భూపోరాటం కొనసాగుతుందని అధికారులు నిష్పక్షపాతంగ వ్యవహరించి పేదలందరికీ ఇంటి పట్టాలు మ%శీ%జూరు చేయాలని దీని కోసం బుధవారం బద్వేలు ఆర్డీవో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాధర్నాకార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి.వి.రమణ,ఓబులేసు, రాంబాబు, రామ సుబ్బమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కార్యాలయంలో మంగళవారం ఇరువురు లబ్దిదారులకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేసిన సుమారు 4 లక్షల రూపాయల చెక్కు లను పంపిణీ చేసిన 11 వ వార్డు వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాధరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.


## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారిపల్లి, రామిరెడ్డి లే అవుట్ నందు గల వివేకానంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులకు 30 మందికి ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్,పెన్నులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాజేంద్ర బాబు,ఏసీటీఓ నాగేంద్ర,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,అజయ్ కంప్యూటర్ అధినేత అజయ్ తదితరులు హాజరయ్యారు.అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల,క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, తాము చదువుతున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాజేంద్ర బాబు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని,మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రస్తాను అడ్డగిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

### గోశాల ట్రస్ట్ అధినేత నరసింహ స్వామి



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : ఆవుల మారమ్మ రస్తాను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని గోశాల ట్రస్ట్ అధినేత నరసింహ స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలం శాఖ రాజుపల్లి రెవిన్యూ ఆవుల మారమ్మ గుట్టపై సర్వే నెంబర్ 519/2,/519/3, 519/4,/246 సర్వే నెంబర్ నందు గోశాల నిర్మించుటకు దస్తావేజులు కూడా ఉన్నాయని,గతంలో సర్వే చేసి హద్దులు కూడా ఏర్పాటు చేశారని,ఆ హద్దులు తీసి కొత్తగా హద్దులు వేశారని గోమాతలకు పశుగ్రాసం పోకుండా రహదారికి అడ్డంగా పునాదులు తీసి పోల్స్ అడ్డం వేశారని గోశాల ట్రస్ట్ అధినేత నరసింహస్వామి ఆవేదన వ్యక్తం చేశారు.20 సంవత్సరాలుగా కొంతమందికి పొలము ఇచ్చి హద్దులు ఏర్పాటు చేశారని, ఆ హద్దులు తీసి కొత్తగా హద్దులు వేయడం ఏమిటని,గోశాల అభివృద్ధి కాకుండా ఆటంకాలు చేస్తున్నారని ఆయన తెలియజేశారు. 2018 సంవత్సరం లో గోశాల ట్రస్ట్ కు 5 ఎకరాలు మంజూరు చేశారని, ఇప్పుడు మళ్లీ సర్వే చేసి అడ్డుకోవడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై వీఆర్వో ప్రభాకర్ రెడ్డిని వివరణ కోరగా గోశాల ట్రస్ట్ కు 3 ఎకరాల 43 సెంట్లు మంజూరు కొరకు ఉన్నత అధికారులకు నివేదిక పంపించడం జరిగిందని, రస్తాపై రెవెన్యూ రికార్డు ప్రకారము సర్వే నెంబర్ ప్రకారం ఎలా ఉంటే అలా రహదారి మంజూరు చేశామని వీఆర్వో ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రొద్దుటూరు అర్బన్, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కార్యాలయంలో ఇరువురు లబ్దిదారులకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేసిన సుమారు 4 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన 11 వ వార్డు వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాధరెడ్డి ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# జెఎన్‌టియు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



పులివెందుల మేజర్‌న్యూస్: జెఎన్‌టియు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా టిసిఎస్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ నందు జె ఎన్ టి యూ ఇంజనీరింగ్ కాలేజీ పులివెందుల సిఎస్‌సి బ్రాంచ్ నుండి నలుగురు మరియు ఈసిఈ బ్రాంచ్ నుండి ఒక్కరు మొత్తం కలిపి 5 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సూర్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రమణారెడ్డి ఎంపికైన విద్యార్థులను, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రాధాకృష్ణ, అసిస్టెంట్ ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సాంబయ్యని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: టిడిపి వారికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన కొత్తపల్లి పంచాయతీలోని వివేకానంద కాలనీలో కాల్వల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల టిడిపి ప్రభుత్వ హయాంలో కొత్తపల్లి పంచాయతీ వాసులు అభివృద్ధి చేయాలని కోరినా స్పందన లేదన్నారు. కేవలం తమ ప్రభుత్వ హయాంలోనే మత్స్య కాలనీ, ప్రకాష్ నగర్, అమృత నగర్ ప్రాంతాల్లో కూడా తానే అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. అభివృద్ధి చేయని టిడిపి వారికి ఓట్లడిగే నైతికత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, వివేకానంద కాలనీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్ర మొత్తం అవినీతితో కూరుకుపోయింది

## అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : టిడిపి నాయకుడు రితీష్ రెడ్డి

బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు పట్టణంలోని మున్సిపాలిటీ ఆంజనేయ నగర్,శేఖర్ సినిమా హాల్ వెనుక సందు,ఆంజనేయ స్వామిగుడి వీధి, కోదండరాం రైస్ మిల్ వీధి ప్రక్క వీధి,ఫాతిమానగర్లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న గారి సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన యువనేత రితీష్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రీతీష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్నతో కలసి వార్డు ప్రజల ఇబ్బందుల ను సమస్యలను తెలుసుకున్నారు.ఆ ప్రాంతంలోని ప్రజలు వీధులలో రోడ్ల సమస్యలను డ్రైనేజీ సమస్యలను విన్నవించుకోగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ మేము ఏనాడు కూడా ప్రజల సంక్షేమం కోసమే రాజకీయాలు చేశామని మా తాతగారి హయాము నుండి నేటి వరకు ప్రజలు ఓటర్లే మాకు దేవుళ్ళని డబ్బులకు ఆశపడే కుటుంబం మాది కాదని నియోజవర్గ ప్రజలకు అండగాని నిలిచామనే తప్ప నియోజవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేయలేదనియువ నాయకుడు రితీష్ రెడ్డి తెలిపారు.ఎస్.బి.వి.ఆర్ ట్రస్టు ద్వారా పేదలకు విద్యను అందిస్తున్నామని అలాగే మా తాతగారి పేరుతో ఉచిత కంటి ఆపరేషన్లు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ రాష్ట్రంలో వైసిపి పాలనలో రాష్ట్రం అదోపతి పాలయిందని కమిషన్లకు కక్కుర్తిపడి నేడు అభివృద్ధి మాట కోట్లాది రూపాయల ప్రజాధనం వైసీపీ నాయకుల ఖజానాలోకి చేరిందన్నారు నేడు రాష్ట్రంలో నీతికి నిజాయితీకి మధ్య యుద్ధం జరుగుతుందని. నేడు రాష్ట్రం వేలకోట్ల అప్పుల్లోకి వెళ్లిందని వైసిపి చేతకాని పాలన వల్ల అప్పుల్లో పురుగు పోయిందన్నారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ



కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి 27 స్కీములను రద్దు చేసిన దుర్మార్గ ప్రభుత్వమని ఆయన అన్నారు.వైసిపి ఐదేళ్ల పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కుటుంబాలు రోడ్డు పడ్డాయన్నారు.రేపు జరగబోయే శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమర్లపూటి ప్రసాద్ సింగసాని విజయకుమార్ (బుజ్జి) టిడిపి సీనియర్ నాయకులు మస్తాన్ బాబు రంజిత్ కుమార్,శివయ్య స్వామి పసుపులేటి రమణయ్య తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విజయాన్ని చంద్రబాబుకు బహుమతిగా ఇస్తాం

### టిడిపి ఇన్‌చార్జి ముక్కారూపానంద రెడ్డి



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రాబోయే ఎన్నికల్లో విజయ ఢంక మోగించి రైల్వే కోడూరు నియోజకవర్గం ను చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అందిస్తామని రైల్వేకోడూరు టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. ముందుగా తనను నమ్మి కోడూరు టిడిపి బాధ్యతలను అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పట్టణంలోని విజయ కన్వెన్షన్ సెంటర్ నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు సహకారంతో ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల ప్రకారం సీనియర్ నాయకులు విశ్వనాథ నాయుడు,మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడుతో చర్చించి త్వరలో ఎన్నికల ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఎన్నికల్లో ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యకర్తలు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,జనసేన నాయకులు,కార్యకర్తలు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

## వైస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆకేపాటి

రాజంపేట మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ చైర్మన్ మరియు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మరియు రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డిలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజంపేట పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం యందు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరం లాంటివని, అనేక సంక్షేమ పథకాలు ద్వారా కుల,మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా అన్ని రకాల వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని వారు అన్నారు. ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించి రాజంపేట నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డి కానుకగా ఇవ్వాలని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాస్ రెడ్డి, పోలా రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కృష్ణారావు యాదవ్, జె సి ఎస్ కన్వీనర్ వడ్డే రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, మున్సిపల్ కౌన్సిలర్స్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



పట్టణ నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు మండలం నలమూల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వైయస్సార్సీపి 14వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గడచిన 13 ఏళ్లలో ఎన్నో సవాళ్లను అధిగమించి, సంపూర్ణ ప్రజాబలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీల అమలు చేయడమే కాక, చెప్పన హామీలతో పాటు, అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజా రంజక పాలన సాగిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేటికీ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14 వ వసంతం లోకి అడుగుపెడుతున్న తరుణంలో రైల్వే కోడూరు పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నందు నియోజకవర్గ నాయకులతో కలిసి జండా ఎగరవేసి, కేక్ కట్ చేసిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, డైరెక్టర్లు ముజీబ్, గునిశెట్టి ప్రశాంతి, ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్, సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ 1 మున్సిపాలిటీగా పులివెందుల

పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీ నుంచి గ్రేడ్1 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పురపాలక సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు సాధారణ సమావేశం ఏర్పాటు చేసి గ్రేడ్ వన్ అప్ గ్రేడ్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ వన్ కు అప్ గ్రేడ్ చేయాలన్న పాలకవర్గ తీర్మానాన్ని ప్రభుత్వం ముందు ఉంచగా మున్సిపాలిటీ జనాభాని, విస్తీర్ణాన్ని, ఆదాయ వ్యయాలను పరిగణలోనికి తీసుకొని ప్రభుత్వం గ్రేడ్ వన్ గా అప్ గ్రేడ్ చేయడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ రకాల పథకాల పేరుతో నిధులు విడుదలయ్య అవకాశం కలదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పులివెందుల పురపాలక సభ్యులు




# తెలుగుదేశం ఆదరించండి : ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి



కడప నగరంలోని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీని ఆదరించి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని రెడ్డప్ప గారి మాధవిరెడ్డి ప్రజలను కోరారు. ప్రచారంలో పి. వెంకటరమణ 10వ వార్డు

# కిసాన్ మజ్దూర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్

మైదుకూరు మేజర్న్యూస్: మార్చి 14న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో జరుగు కిసాన్ మజ్దూర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పిలుపునిచ్చారు మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని ఆకుల కాంప్లెక్స్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీ నగరాన్ని నాలుగు వైపుల చుట్టుముట్టి సంవత్సరకాలం పైబడి పోరాటం కొనసాగించి 700 మందికి పైగా రైతులు ఈ పోరాటంలో ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఈ పోరాట పటిమకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి పోరాటాన్ని విరమింప చేయడం జరిగిందని పోరాట విరమణ జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అధికారికంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేయకపోవడం దుర్మార్గ కరమని ఆయన తెలియజేశారు మూడు నల్ల చట్టాలను రద్దు చేయడంతో పాటు కనీస మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలని వ్యవసాయ పరిరక్షణకు నాటి యూపీఏ ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడితో వేసిన స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని రెండు లక్షల రూపాయలు వరకు రైతన్నలకు ఉన్న అప్పులను బేషరతుగా మాఫీ చేయాలని కేరళ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విధంగా రుణ విమోచన చట్టాన్ని దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలని అదేవిధంగా కనీస వేతనం కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాలని స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి ఆశ మధ్యన భోజనం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విభజన హామీల చట్టం మేరకు కడప జిల్లాలో ప్రభుత్వ రంగం లో స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మికులను ఆదుకు నేందుకు వలసలను అరికట్టేం దుకు సంవత్సరానికి 200 రోజులు 600 రూపాయల వేతనంతో పనులు కల్పిం చాలని తదితర డిమాండ్లతో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం అనుస రించే వ్యవసాయ మరియు కార్మిక మరియు వ్యవసాయ కార్మిక మరియు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరుగు భారీ బహిరంగ సభను అదేవిధంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాలలో మరియు జిల్లా కేంద్రాలలో మరియు నియోజకవర్గ కేంద్రాలలో జరుగు పాదయాత్రలను జయప్రదం చేయాలని కడప జిల్లాలో జిల్లా కేంద్రంలోనూ మరియు నియోజకవర్గ కేంద్రాలలో జరుగు పాదయాత్రలను మరియు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పిలుపునిచ్చారు.



# 14వ వసంతంలోకి అడుగుపెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

## - సంబరాలు చేసుకున్న నాయకులు,కార్యకర్తలు



కురబలకోట,మేజర్న్యూస్: వైఎస్ఆర్సిపి 14వ అవిర్భావ దినోత్సవ వేడుకలు అంగళ్లు వైఎస్సార్ సర్కిల్ నందు ఘనంగా జరుపుకున్నారు .ఇందులో భాగంగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు, ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ తన తండ్రి,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా, ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపిని స్థాపించా రన్నారు. 2019లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జగన్మోహన్ రెడ్డి మన అద్భుత పాలనతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ దస్తగిరి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు కోళ్ల వాసుదేవ రెడ్డి,సర్పంచులు పో రెడ్డి విశ్వనాథ్ రెడ్డి,ఆర్.కె.కృష్ణారెడ్డి,ఏఎంసీ చైర్మన్ ఉమాపతి రెడ్డి,ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,వైఎస్ఆర్సీపీ,మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి,కో -ఆప్షన్ మెంబర్ యాశాన్,రాష్ట్ర డైరెక్టర్ సీతన్న గారి రెడ్డప్ప,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మండల కమిటీ మెంబర్ మాఫీరా,కన్వీనర్లు నాగేశ్వర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, అమర నాథ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జైసూర్య, బండపల్లి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,హసన్ వలి,వైఎస్సార్ సీపీ నాయ కులు, నారాయణ, భాస్కర్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, రాజశేఖర్,మోహన, గోపాల్ రెడ్డి, ఆనంద, శ్రీనివాసులు రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, వేమ నారాయణ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ కొని రెడ్డి ఆధ్వర్యంలో తొలి రోజు ఇఫ్తార్ విందు



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: రంజాన్మాస ప్రారంభోత్సవ రోజు పురస్కరించు కొని మండల పరిధిలో కొత్తపల్లె గ్రామంలోని ఖాన్ ఖా- ఏ - అన్వారియా మదరస నందు మంగళవారంసాయంత్రం కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదముస్లిం మైనారిటీ ప్రజలు రోజా విరమణ సంద ర్భంగా కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్కొనిరెడ్డి ఫౌండేషన్ అధినేత కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆయన తనయుడు 13 వ వార్డుమెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఇఫ్తార్ విందుఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున కొత్త పల్లి పంచాయతీ ముస్లిం సోదరసోదరీమణులు పాల్గొని ప్రత్యేక దువ్వ ప్రార్ధనలు నిర్వహించారు.

# కోమన్నుతల లో సీఐ బాల మద్దిలేటి ఎస్ఐ కృష్ణయ్య పల్లెనిద్ర కార్యక్రమం



లింగాల మేజర్న్యూస్: లింగాల మండలంలోని కోమన్నుతల గ్రామం లో పల్లెనిద్ర కార్యక్రమంలో సిఐ బాల మద్దిలేటి ఎస్సై కృష్ణయ్య ఆ గ్రామంలో అన్ని వీధులలో తిరిగి ఒకచోట ఆ గ్రామస్తుల వద్దకు వెళ్లి కూర్చొని ఎలక్షన్ కోడ్ వస్తున్నందునఅందరూ ఎలాంటి అవంచానియమైన సంఘటనలకు పాల్పడవద్దు అని తెలిపారు. ఇక్కడ అందరూ చాలా మంది వ్యవసాయం చేసుకుంటూ మీ పిల్లలు ఉద్యోగాలు చేసుకుంటూ ఈ గ్రామం చాలా అభివృద్ధి చెందిన గ్రామం కాబట్టి అందరూ ఎలాంటి గొడవలు లేకుండా లేకుండా ఉండాలన్నారు. ఎస్ ఐ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి రైతుతోను,ప్రతి ఓటర్ తోను, మీ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఓటు వేసేటప్పుడు ఏమైనా సమస్యలు ఉన్నాయా, అలాగే ఎలక్షన్ టైం దగ్గర పడుతున్నందున మీరు ఎలాంటి గొడవల వల్ల గాని, కక్షల వల్ల గాని, పార్టీ పరంగా కానీ,తాగుడు వల్ల గాని,చీటింగ్ కేసుల వల్ల కానీ, గ్రామ సమస్యల వల్ల కానీ, ఏ సమస్య వచ్చిన మీరు మా దృష్టికి తీసుకురావాలని అలా కాని పక్షంలో మీరంతాకు మీరే గొడవలు పెట్టుకుంటే బైండోర్ కేస్ పెడతామని ఆ గ్రామస్తులకు హెచ్చరించారు. ఎన్నికల కోడ్ వస్తే ఏ పార్టీ పరంగా కానీ మీకు తెలిసి తెలియక ఆటోలలో కానీ, మీ సొంత వెహికల్ కానీ, మీకు పర్మిషన్ ఉంటే ఓకే పర్మిషన్ లేనియెడల తెలిసి తెలియక ఏ పార్టీ జెండాలైనా మీ వెహికల్ లో ఉంచుకుంటే కేసయ్యే అవకాశం కూడా ఉంది అందువల్ల మీరు చాలా తెలివిగా మసులుకోవాలని ఆ గ్రామస్తులకువివరించారు. అలాగే ఎలక్షన్ టైం లో మీ గ్రామంలో ఎవరి వద్ద అయినా కోటర్ సీసాలు మూడు కంటే ఎక్కువ ఉన్న కేసు నమోదు చేస్తామని ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ఇలాంటి కేసుల వల్ల కూడా మీ మీద ప్రతి ఎలక్షన్ టైం లో కూడా బైండర్ కేసు నడుస్తూనే ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కోమన్నోతుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కర్ణాటక భక్తులకు ఘనంగా అన్నదానం



రాయచోటి రూరల్, మేజర్న్యూస్: రాయచోటి మండలం ఎండపల్లి గ్రామం కాలభైరవ స్వామి దేవాలయం నందు కర్ణాటక భక్తులకు శివరాత్రి సందర్భంగా దాదాపు 200 మందికి అన్న ప్రసాదాలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పోలు సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి వీరభద్ర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులు రాయచోటికి దగ్గర ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దేవాలయమునకు శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు మహేష్ స్వామి మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ వచ్చినటువంటి భక్తులకు కుంకుమార్చన అభిషేకాలు అన్నప్రసాదాలు నమ్మకము చమకము శ్రీ లింగాష్టకం శ్రీ బిల్వాష్టకం శ్రీ శివాష్టకం శ్రీ చంద్రశేఖరాష్టకం శ్రీ కాలభైరవాష్టకం శ్రీ విశ్వనాథాష్టకం శ్రీ శివ పంచాక్షరి స్తోత్రం పారాయణం చేసినట్లు అర్చకులు తెలిపారు ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రానికి ప్రతి వారం వారం భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# 2000 మందితో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో 80వరోజు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్న్యూస్: బాబుషురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్య క్రమంలో భాగంగా 80వరోజు ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని టిబి రోడ్డు బొల్లవరం నుండి రాజీవ్ సర్కిల్ వరకు ఉన్న వాణిజ్యసముదాయాల నందు సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశంపార్టీని గెలిపించి చంద్రబాబు కి ముఖ్య మంత్రిని చేయాలని అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , నాయ కులు నంద్యాల కొండారెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, యువనాయకులు బచ్చల వీరప్రతాప్ మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న,తలారిపుల్లయ్య, పాములేటి నరసింహులు సోమా బాలయ్య తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు రాజు పాలెం మాజీ ఎంపిపి ధనిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ సర్పంచ్లు సాంబ శివుడు అర్కటవేముల కృష్ణారెడ్డి వెలువలి ప్రతాపరెడ్డి జనసేన నాయకులు మంచి శివకుమార్ మురళి మండల గ్రామ వార్డు స్థాయి నాయకులు భారీఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డితో మోసపోయాం న్యాయం చేయండి

మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ : మదనపల్లె అమ్మినేని వీధిలోని సుధాకరరెడ్డికి చీటీలు కట్టి రూ.కోట్లల్లో మోసపోయాం న్యాయంచేయాండని బాధితులు మంగళవారం సాయంత్రం 1 టౌన్ సీఐ వల్లి బాష ను ఆశ్రయిం చారు. స్పందించిన సీఐ సుధాకర్ రెడ్డికి డబ్బు కట్టిన బాధితులు ఫిర్యాదు ఇస్తే కేసు రిజిస్టర్ చేస్తామని సీఐ హామీ ఇచ్చారు. సుధాకర్ రెడ్డి గృహంలో మేనేజర్ కృష్ణమూర్తి, రెడ్డెప్ప, బాషల వద్ద చీటి డబ్బులు కట్టి వెళ్ళేవాళ్ళమని బాధితులు సీఐకి ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఐ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇస్తే వెంటనే సుధాకర్ రెడ్డి పై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.

## పేదల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పేద, మధ్య తరగతి ప్రజలకు అనుకూల ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా 33వ వార్డులో ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33వ వార్డులో 25 లక్షల సంక్షేమం, 50 లక్షలు అభివృద్ధి జరిగిందని, ఈ రకంగానే నియోజకవర్గంలో కూడా చేశామని వివరించారు. సంక్షేమ పాలన కొనసాగి, అభివృద్ధి జరగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమను తిరిగి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డీ, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వార్డు ఇంచార్జ్ అగ్గారపు శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు స్నూకర్ భాస్కర్, రాయపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు మండలాల ఖాజీగా బాధ్యతలు చేపట్టిన నాగూర్ మాలిక్

### అభినందించిన జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



మదనపల్లె,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గంలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి సూచనల ప్రకారం,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా ప్రత్యేక చొరవ తీసుకొని విజయవాడకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ను సంప్రదించి అన్ని వివరాలు,పత్రాలు మరియు తంబళ్లపల్లి ఎమ్మెల్యే సిఫారస్సు లెటర్ అందజేసి ఖాజి నియామకానికి కృషి చేశారు.దీనిపై స్పందించిన ప్రభుత్వం 2024 సంవత్సరం ఫిబ్రవరి 28న ఖాజీ నియామకం పైన ఆదేశాలిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది.ఈ ఉత్తర్వులు మేరకు నియోజకవర్గం కేంద్రమైన తంబళ్లపల్లిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఖాజీగా ఎన్.కరీముల్లా కుమారుడు  నాగూర్ మాలిక్ నియామక ఉత్తర్వుల కాపీని సోమవారం అందుకొన్నారు.ఈయన తంబళ్లపల్లె నియోజకవర్గం లోని తంబళ్లపల్లె,పెదమండ్యం మరియు కురబలకోట మండలాల పరిధిలో ఖాజీగా సేవలు అందించనున్నారు.అలాగే మదనపల్లిలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కరిముల్లాను కలసి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కురబలకోట మండలంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఫజుల్లా సహకారంతో కురబలకోట జామియా మస్జిదులో కురబలకోట, పెద్దమండ్యం, తంబళ్లపల్లి మండలాలకు ఖాజీగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం  జడ్పిటిసి జ్యోతి బైసాని చంద్రశేఖర్ రెడ్డి,కో-ఆప్షన్ యాసాన్ వలి,మండల ఉపాధ్యక్షులు ముస్తాక్,కన్వీనర్ హసన్, వైఎస్సార్సిపి నాయకులు రవీంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కిషోర్ రెడ్డి, అబ్దుల్, బాలు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేని కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కురబలకోట మస్జిదులో ఖాజీ నాగూర్ మాలిక్ వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌ను శాలువ,పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.ఆలాగే ఖాజీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.నాగూర్ మాలిక్ కు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అభినందనలు తెలిపి శాలువతో సన్మానించి సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎంపీ,ఎమ్మెల్యేల గౌరవాన్ని ఇనుమడింప చేయాలని కోరారు.అనంతరం కాజీ నాగూర్ మాలిక్ మాట్లాడుతూ తనకు అవకాశం రావడానికి సహకారం అందించిన ఎంపీ,ఎమ్మెల్యే మరియు జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్లకు ధన్యవాదములు తెలిపారు.

# జమ్మలమడుగులో టిడిపి విజయం తథ్యం

### మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి






జమ్మలమడుగు మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా భూపేష్ రెడ్డి గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఈ సమావేశం జమ్మలమడుగు పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన టిడిపి నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకుల ఆత్మీయ సమావేశానికి జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి దాదాపు 15 వేలకు పైగా టిడిపి నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో పొన్నపురెడ్డి శివారెడ్డి కాలంలో తెలుగుదేశం పార్టీ గతంలో కంచుకోటగా ఉండేదని గత 20 సంవత్సరాలుగా పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఓటమి తర్వాత తెలుగుదేశం పార్టీ కనుమరుగై పోయిందన్నాటు. అలాంటి తెలుగుదేశం పార్టీని దేవగుడి భూపేష్ రెడ్డి పదిమంది కార్యకర్తలతో వెళ్లి నాలుగు సంవత్సరాలుగా ఎంతో కష్టపడి జమ్మలమడుగు నియోజక వర్గంలో గ్రామ గ్రామానికి పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీకి పూర్వైభవాన్ని తీసుకువచ్చారన్నారు. అలాగే  నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలంటూ ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. అనంతరం భూపేష్ రెడ్డి బాబాయ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో కనుమరుగైన తెలుగుదేశం పార్టీకి ప్రాణం పోసి టిడిపి జెండా రెపరెపలాడేటట్టు చేసిన భూపేష్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కేవలం ఆయన అక్రమాస్తులను పెంచుకోవడమే పరమావధిగా పనిచేస్తున్నారే తప్ప నియోజక వర్గంలోని ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేసి చూపడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.అటువంటి వ్యక్తి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధికి దూరమవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలు నియోజకవర్గ ప్రజలకు అందాలంటే భూపేష్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల దృశ్య జమ్మలమడుగు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఏ ఇబ్బంది జరిగినా అండదండలుగా నేను ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా టిడిపి పార్టీ తరపున మనం. కచ్చితంగా పోటీ చేస్తామని ప్రజలందరూ ధైర్యంగా ఉండి ఎలాంటి ఆలోచనలు లేకుండా అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ నాయకులు సీఎం సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, టిడిపి నాయకులు జంబాపురం వెంకటరమణారెడ్డి, మల్లికార్జున శ్రీనివాసులు, జనసేన పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, కార్యకర్తలు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేశారు.

## శరవేగంగా నారాయణ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం

### - పనులను పరిశీలించిన ఏజీఎం డాక్టర్ శ్రీనివాస్



మదనపల్లె, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,ప్రశాంత్ నగర్,మాస్టర్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఎదురుగా నారాయణ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డీజీఎం కొండలరావు సహకారంతో జరుగుతున్న ఈ నూతన భవన నిర్మాణ పనులను మంగళవారం ఏజీఎం డాక్టర్ శ్రీనివాస్,ఏటీఆర్ తారకరామ నాయుడులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏజీఎం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇదివరకు నారాయణ పాఠశాల,జూనియర్ కళాశాల తరగతులు ఒకే ప్రాంగణంలో నిర్వహించబడేవన్నారు.అయితే ఇంటర్మీడియట్ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రత్యేకంగా క్యాంపస్ నిర్మించడం జరుగుతోందన్నారు. మూడంతస్తులలో విశాలమైన తరగతి గదులు, అధునాతనమైన ల్యాబ్,మెరుగైన సౌకర్యాలతో,నాణ్యత ప్రమాణాలతో,సరికొత్త హంగులతో భవన నిర్మాణం రూపొందుతోందన్నారు. ఏప్రిల్ రెండవ వారంలో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఇక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు దోహదపడుతుందన్నారు. ప్రతి ఏడాది ఇంటర్మీడియట్,ఎంసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడంలో  నారాయణ కళాశాల అగ్రగామిగా నిలుస్తోందన్నారు. దీంతో ఇప్పటికే నూతన క్యాంపస్ కు సంబంధించి 50 శాతం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పూర్తయ్యాయన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని మదనపల్లి పరిసర ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను నారాయణ కళాశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.

## తప్పుడు డాక్యుమెంట్లతో పెన్షన్లు మంజూరు

### - సంబంధిత సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి
### - సిపిఐ (యంఎల్) లిబరేషన్  పార్టీ డిమాండ్




మదనపల్లె,మేజర్ న్యూస్ : తప్పుడు డాక్యుమెంట్లతో పెన్షన్లు మంజూరు చేసిన సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలనిసిపిఐ (యంఎల్) లిబరేషన్  పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలిపి అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ (యంఎల్) లిబరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటేష్, అల్ ఇండియా ఏఐకెయం జిల్లా రైతు సంఘం నాయకులు పి.రమణారెడ్డిలు మాట్లాడుతూ కురబలకోట మండలం ముదివేడు గ్రామ సచివాలయంలో గణేష్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం క్రింద సమాచారం కోరిన ఇవ్వకుండా వెల్ఫేర్ అసిస్టెంట్ వై.నరసింహులు చాలా ఇబ్బందులకు గురించేశారని ఆరోపించారు.ఈ విషయంపైన సిపిఐ (యంఎల్) లిబరేషన్ పార్టీ తరపన అక్కడ రికార్డులను పరిశీలన చేయగా ఆధార్ కార్డులో రొయ్యల మంజుల అనే మహిళకు తప్పుడు డాకుమెంట్లతో పెన్షన్ మంజూరు చేసినట్లు తేలిందని చెప్పారు.అలాగే ఆమె ఆధార్ కార్డులో రొయ్యలు మంజుల భర్త పేరు రొయ్యల గణేష్ కాకుండా కాకుండా లేట్ మహబూబ్ బాషాగా చేర్చడం జరిగిందని తీవ్రంగా ఆక్షేపించారు.అయితే డెత్ సర్టిఫికెటులో కె.మహబూబ్ భాషా అనే వ్యక్తి గత 30 ఏళ్ళ క్రితమే మరణించాడని,ఇతను 2023 సంవత్సరం మే నెల 29న మరణించినట్లు తప్పుడు సర్టిఫికెట్ సృష్టించి వితంతు పెన్లను పిఎన్ఎస్ 230530072662కు మంజూరు చేశారన్నారు.మంజుల అవినీతి,ప్రలోభాలకు లొంగిన అధికారులు అక్రమంగా పెన్షన్  మంజూరు చేయడం జరిగిందని,ఇలాంటి అధికారులపై చట్టపరమైన చర్చలు తీసుకుని,క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం,సురేంద్ర,హరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గకుషుయిన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన శ్రీకాంత్ బొంతల



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఏం.బి.ఏ విభాగములో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న శ్రీకాంత్ బొంతలకు గకుషుయిన్ విశ్వవిద్యాలయం, జపాన్‌ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ భారతదేశం మరియు ఇండోనేషియా వంటి ఆసియా దేశాలు సాధించిన విజయాల స్థాయి యొక్క సమయశ్రేణి విశ్లేషణ మరియు ఇతర వాటితో పోల్చడం అనే అంశాలపై పరిశోధన నిమిత్తము జరిగిన ఫ్యాకల్టీ రీసెర్చ్ కొలాబరేషన్ సమావేశంలో పాల్గొనుటకు ఆహ్వానం లభించిందని,ఈ విషయమై ఆయన చర్చించినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని అందజేసిన జపాన్ ప్రొఫెసర్ యుకరి శిరోటా,ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,గకుషుయిన్ విశ్వవిద్యాలయంకు కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీకాంత్ బొంతలను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ గీతా దేవి, ఇంటర్నేషన్ రిలేషన్స్ డీన్ శ్రీమంత బసు,సీనియర్ మేనేజర్ యూ.విజయ లక్ష్మి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



సిద్దవటం, మేజర్‌న్యూస్: సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కడప చెన్నై రహదారి, ప్రక్కన ఉన్న అతి పురాతనమైన ఎల్లమ్మ అమ్మవారికి అనంతపురం జిల్లా తాడిపత్రి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారి భక్తులు మాట్లాడుతూ మా కుటుంబ సమస్యలు వ్యాపార విద్య ఆరోగ్య, సంతాన సమస్యలుఅమ్మవారి దయవల్ల అన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయని గత 15 సంవత్సరాలుగా అమ్మవారిని కొలుస్తున్నామని తెలియజేశారు. భక్తుల కోరికలు తీర్చే ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమం టిడిపితోనే సాధ్యం

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన - చమర్తి



రాజంపేట మేజర్‌న్యూస్ : ముస్లిం మైనారిటీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు,ప్రార్ధనలు క్రమశిక్షణ పాటిస్తారని పెద్ద ఎత్తున పేదలకు జకావత్,ఫిత్రా పేరుతో దాన ధర్మాలు చేస్తారని ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో అల్లా దీవెనలతో రంజాన్ మాసం వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,వారి సంక్షేమం అభ్యున్నతి కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. రంజాన్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం మైనారిటీలు సంతోషంగా జరుపుకోవాలని ఉచితంగా రంజాన్ తోఫా కానుకలు అందించామని,అంతేకాకుండా వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేశామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు

# సిపిఎం ను ఆదరించండి ప్రజా ఉద్యమాలను బలపరచండి

## సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శీను



బద్వేలు మేజర్ న్యూస్: ప్రజల మేలు కోసం పాటుపడే సిపిఎం ను ఆదరించండి ప్రజా పోరాటాలను బలపరచండి సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శీను తెలిపారు మంగళవారం సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో డోర్ డోర్ షాప్ టు షాప్ తిరిగి మాస్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శీను మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిత్యం సామాన్య ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిజాయితీగా నిస్వార్ధంగా పాడుపడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పార్టీ అన్నారు ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య ఆనాడు వేసిన బాటలో ముందుకు సాగుతూ సమాజంలో పేదరికం పోయి కష్టజీవి సుఖశాంతులతో జీవించాలని రాష్ట్ర అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని సిపిఎం అనునిత్యం కృషి చేస్తుంది ఇది ప్రజల పార్టీ ఈపార్టీని నడిపించాల్సింది ఆదరించాల్సింది సామాన్య ప్రజలే అందుకే మీ ముందుకు వస్తుంది కష్టాల్లో పాలుపంచుకునే పార్టీకి మన కష్టార్జితంలో ఒక చిన్న మొత్తాన్ని విరాళం ఇస్తే అదే కొండంత శక్తిగా మారుతుంది ప్రజా ఉద్యమానికి బాటలు వేస్తున్నారు నిత్యం పెరుగుతున్న ధరలతో జరుగుతున్న ఆదాయాలతో నిరుద్యోగంతో సామాన్యులు సతమతం అవుతున్నారు ఎవరో కొంతమంది బడా కార్పొరేట్ బాబులు తప్ప తగిన తరగతులు ప్రజలందరూ రకరకాల ఇక్కట్లను ఎదుర్కొన్నారు రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకుపోయింది వైద్యం విద్య ఖరీదైన విద్యుత్ చార్జీలు తడిసి మోపిడయ్యాయి దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలు ఇతర బలహీన వర్గాలు నిర్లక్ష్యానికి అవమానాలకు హత్యాచారాలకు దాడులకు గురవుతున్నారు ఈ కష్టాలు తీర్చే చర్యలు గురించి శాశ్వత పరిష్కారం గురించి ప్రభుత్వాలు ఆలోచించడం లేదు కొన్ని స్కీములను అమలు చేస్తే చాలు అన్నట్లు వాటితోనే మన అందరి సమస్యలు తీరిపోతాయి అన్నట్లు ఎవరు వస్తున్నారు మరోవైపు కూడా కార్పొరేట్లకు మన అందరి ఉమ్మడి సంపదగా ఉన్న భూములను గనులను రేగులను సముద్ర తీరాన్ని ఆఖరికి అడుగుల సైతం అప్పనంగా కట్టబెడుతున్నారు రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసిన తర్వాత మనకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్రంలోని ప్రభుత్వం అమలు చేయడానికి నిరాకరిస్తుంది ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన కేంద్రాన్ని ఆ విషయంలో నిలదీయడానికి రాష్ట్రంలో పెద్ద పార్టీలుగా చలామణి అవుతూ అధికారం వెలగబెట్టిన వెలగబెడుతున్న పార్టీలకు నోరు రావడం లేదన్నారు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.కొండయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, బద్వేలు రూరల్ కార్యదర్శి బాల గురవయ్య,పట్టణ నాయకులు ఆంజనేయులు, ఇమ్మానేలు, సురేంద్ర,నరసింహ పార్టీ నాయకురాలు అనంతమ్మ, మస్తాన్ బి, నాయకులు రాజగోపాల్, మస్తాన్ రాయప్ప, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి డిగ్రీ కళాశాలలో స్పెషల్ క్యాంప్




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: లేపాక్షి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్ 4వ రోజులో భాగంగా మెడికల్ క్యాంప్ కాలవకట్ట (స్లమ్ ఏరియా)లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామనూరు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హనీఫ్ బాబా, హెల్త్ సూపర్ వైజర్ బి.ఏ. వరప్రసాద్, వారి స్టాఫ్ పాల్గొని వచ్చిన పేషంట్లకు వైద్య సూచనలు, మెడిసన్స్ అందజేశారు. ఈ క్యాంప్ లో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. రామచంద్రారెడ్డి, ఎన్ఎస్–ఎస్ పిఒ ఆర్. నాగభూషణ శర్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడిన పోలీసులు



సిద్దవటం, మేజర్‌న్యూస్ సిద్దవటం మండలం భాకరాపేట రైల్వే పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి పట్టాలపై పడుకొని ఉన్నాడని 100 డయల్ కాల్స్ నుండి సిద్దవటం పోలీస్ వారికి సమాచారం రాగానే వెంటనే సిద్దవటం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్ రెడ్డి,పోలీస్ కానిస్టేబుల్ నాగరాజు భాకరాపేట రైల్వే పట్టాల పై పడుకున్న వ్యక్తి దగ్గరికి వెళ్లి విచారించగా బద్వేల్ కు చెందిన వెంకటసుబ్బయ్య గా గుర్తించారు. వాస్మాల్ త్రాగి రైలు కింద చనిపోవాలని ఉద్దేశంతో ఈ విధంగా చేశాడని పోలీసులు తెలియజేశారు. వెంటనే ప్రథమ చికిత్స కోసం108 అంబులెన్స్ లో కడప రిమ్స్ తరలించారు.అతనికి ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలిసింది. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన పోలీసులపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మహిళా సాధికారతకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యత

### వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జి నిసార్ అహ్మద్ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని మదనపల్లి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నందు వైఎస్ఆర్ చేయూత నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఆనంద పార్థసారథి,జడ్పిటిసి ఉదయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ మనుజా కిరణ్ రెడ్డి,ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,మున్సిపల్ వైస్ చైర్మన్లు జింక చలపతి,నూర్ అజాం,వైస్ ఎంపీపీ రమణ,మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి,కొత్తపల్లి సచివాలయం కన్వీనర్ మహేష్ బాబు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళ ఆర్థిక ప్రగతిని సాధించాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను సీఎం ప్రవేశపెట్టారన్నారు.వైయస్సార్ ఆసరా,వైయస్సార్ చేయూత,సున్నా వడ్డీ రుణాలు మహిళలకు ఓ వరమన్నారు.మహిళలను మహారాణులు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయమని కొనియాడారు.అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మహిళలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు.అటువంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకుంటే మరింత మెరుగుగా పాలన కొనసాగిస్తారని స్పష్టం చేశారు.త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రిని మహిళలంతా మరోసారి ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.